**మంచిమాట**

గెలవాలన్న స్ఫూర్తితో పోరాడు...
ఓడినా తట్టుకోగలవు.
గెలిచి తీరాలనే అహంతో పోరాడకు...
ఓడిపోతే తట్టుకోలేవు.

RNI NO : TELTEL/2023/88524

# మెదక్ టుడే

MEDAK TODAY

తెలుగు దిన పత్రిక...

శనివారం, 03 జనవరి 2026 | మెదక్ | పేజీలు :4 | వెల రూ.:2 | ఎడిటర్: సిహెచ్. శివకుమార్ | సంపుటి 03 | సంచిక 56


## కృష్ణా జలాలపై బీఆర్ఎస్ ప్రచారాన్ని

# తిప్పికొట్టండి

**మహబూబ్‌నగర్ :** కృష్ణా జలాల విషయంలో బీఆర్ఎస్ చేస్తున్న అబద్ధపు ప్రచా రాన్ని తిప్పికొట్టాలని ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రజాప్రతి నిధులకు సీఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశం చేశారు. బీఆర్ఎస్ పాలనలో ఏం జరిగిందో బయట పెట్టాలని వారికి సూచించారు. కృషాజలాల్లో వాటా తగ్గడం వల్ల జరిగిన నష్టాన్ని వివరి ంచాలన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుపై ఉమ్మడి మహ బూబ్‌నగర్ ప్రజాప్రతినిధులకు ఆయన పలు సూచనలు చేశారు. కృష్ణాజలాలపై పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకోవా లని సూచి ంచారు.వివాదం సృష్టించి లబ్ధిపొందాలని ప్రయత్ని స్తున్నారు : పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్టుకు కేసీఆర్ కేసీఆర్ ఏడేళ్ల వరకు డీపీఆర్ సమర్పించలేదని, డీపీఆర్ లేకుండానే రూ.27 వేల కోట్లు ఖర్చు చేశారని సీఎం రేవంత్ రేవంత్ రెడ్డి గురువారం ఆరోపించిన విషయం తెలిసిందే. ఇందువల్ల పర్యావరణ అనుమతులు కూడా రాలేదని, అనుమతులు లేని ప్రాజెక్టులు నిర్మిస్తున్నారన్నారని పాలమూరు రంగారెడ్డిపై కేసులు వేశారని విమర్శించారు. తెలుగు రాష్ట్రాల మధ్య జల వివాదం స ృష్టించి, తద్వారా లబ్ధి పొందాలని భారత రాష్ట్ర సమితి అధినేత



కె. చంద్రశేఖర్ ప్రయత్నిస్తున్నారని రేవంత్ రెడ్డి ధ్వజమెత్తారు.నీటి వాటాలపై చర్చ ద ృష్ట్యా ప్రజాప్రతినిధులకు అవగాహన కోసం నీళ్లు నిజాలు అనే అంశంపై ప్రజా భవన్‌లో గురువారం నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెటేషన్ ఇచ్చారు. ఇందులో ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం తరువా త సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ నీళ్ల హక్కుల కోసమే తెలంగాణ ఉద్యమం జరిగిం దన్నారు. కృష్ణా, గోదావరి జలాలను సక్రమ ంగా వాడుకుంటే ఎంతో అభివ ృద్ధి చెందిన రాష్ట్రంగా నిలిచి ఉండేదన్న సీఎం రేవంత్ రెడ్డి నీటి వాటాల విషయంలో పీజేఆర్ స్వంత ప్రభుత్వాన్ని నిలదీశారన్నారు. గతంలో నీళ్ల విషయంలో ఎన్నో పొరపాట్లు జరిగాయని, ఆ పొరపాట్లను సరిదిద్దుకుంటూ ముందుకు వెళ్లుతున్నామని సీఎం స్పష్టం చేశారు.

## నూతన వాహన టాక్స్ విధానం ప్రకటించిన మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, జనవరి2 :** తెలంగాణ రాష్ట్రంలో మోటారు వాహనాల పన్ను విధానంలో మార్పులు చోటు చేసుకున్నాయి.(శుక్రవారం)రవాణా శాఖలో తెలంగాణ మోటారు వాహనాల పన్ను సవరణ చట్టంపై శాసన సభలో చర్చ జరిగింది. ఈ చర్చలో భాగంగా రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. 4 వీలర్ తేలికపాటి గూడ్స్ వాహనాలకు త్రైమాసిక టాక్స్ ఉండేదని ప్రస్తావించారు. రవాణా శాఖ నిపుణులతో చర్చించి గూడ్స్‌కి సంబంధించిన వాహనాలపై లైఫ్ టాక్స్ విధిస్తూ 7.5 శాతానికి అమలు చేశామని వివరించారు. ఇది కొత్తగా రిజిస్ట్రేషన్ అయ్యే వాహనాలకు మాత్రమే వర్తిస్తుందని స్పష్టంచేశారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో రోడ్ సేఫ్టీపై సెస్ ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ ,కరా?టక , మహారాష్ట్ర ,గుజరాత్ రాష్ట్రాల్లో అమలు చేస్తున్నారని తెలిపారు మంత్రి పొన్నం ప్రభాకర్.వాటికి రోడ్ సేఫ్టీ సెస్.ద్విచక్ర వాహనాలకు రూ.2 వేలు, లైట్ మోటార్ వాహనాలకు రూ.5 వేలు , హెవీ వాహనాలకు రూ.10 వేలు రోడ్ సేఫ్టీ సెస్ ఏర్పాటు చేశామని వెల్లడించారు. కొత్తగా రిజిస్టర్ అయ్యే వాహనాలకు మాత్రమే రోడ్ సేఫ్టీ సెస్ విధించినట్లు వివరించారు. ఆటోలు ,ట్రాక్టర్లకు ఇది వర్తించదని స్పష్టం చేశారు. మర ణాలు ఎక్కువగా రోడ్డు ప్రమాదాలతోనే జరుగుతున్నాయని తెలంగాణ డీజీపీ శివధర్‌రెడ్డి ఇటీ వల ఒక ప్రకటన చేశారని ప్రస్తావించారు. జనవరి 1వ తేదీ నుంచి జనవరి 31వ తేదీ వరకు జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. తాము రోడ్ సేఫ్టీ నిబం ధనలు పాటిస్తామని.. విద్యార్థులు వారి తల్లిదండ్రుల్లో అవగాహన తీసుకురావాలని సూచి ంచారు. ఇందుకోసం విద్యాశాఖ, సంక్షేమ శాఖ, పలు పాఠశాలలు పాల్గొనేలా చర్యలు తీసుకు న్నామని అన్నారు. రోడ్డు భద్రతాపై విద్యార్థులకు, ప్రతి పౌరుడుకి అవగాహన కల్పిస్తున్నామని చెప్పుకొచ్చారు. యూనిసెఫ్ సహకారంతో పలు పాఠశాలల్లో చిల్డ్రన్ ట్రాఫిక్ అవేర్‌నెస్ పార్క్ ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. తెలంగాణను రోడ్డు ప్రమాదాల రహితంగా మార్చడానికి జిల్లా రోడ్ సేఫ్టీ కమిటీలు ఏర్పాటు చేశామని వెల్లడించారు మంత్రి పొన్నం ప్రభాకర్.



## జీహెచ్ఎంసీ వార్డుల విభజనలో

# సమస్యలుంటే పరిష్కరిస్తాం

**హైదరాబాద్ :**మున్సిపల్ పరిపాలన వ్యవస్థను పటిష్టం చేసే దిశగా ముందుకు వెళ్తున్నామని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. అసెంబ్లీలో పురపాలక, జీహెచ ఎంసీ చట్టసవరణ బిల్లుపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడారు. ప్రజల కు మెరుగైన సేవలు అందించేందుకే గ్రేటర్‌లో మున్సిపాలిటీలను విలీ నం చేశామన్నారు. హైదరాబాద్‌ను మళ్లీ ఎన్ని కార్పొరేషన్లుగా విభజి స్తామో నిర్ణయించలేదన్న ఆయన అందరి అభిప్రా యాలను తీసుకుని ముందుకెళ్తామని తెలిపారు. జీహెచ్ఎంసీలో పౌరుల కు మెరుగైన సేవలు అందించేందుకు ప్రణాళికను రూపొందిం చామన్నారు.మూడు కార్పొరే షన్లుగా గ్రేటర్ హైదరాబాద్ : గ్రేటర్ హైదరాబాద్‌ను 3 కార్పొరేషన్లుగా విభజించాలని ప్రాథమికంగా అనుకుం టున్నామని శ్రీధర్? బాబు వెల్లడించారు. ప్రస్తుతం హైదరాబాద్ ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 174 పాయింట్లు ఉందన్న ఆయన నగరంలో గాలి నాణ్యత ముమ్ముందు మరిం త పడిపోకూడదని భావిస్తున్నామన్నారు. కాలుష్యం నియంత్రణకే నగరం లోని పరిశ్రమలను ఓఆర్ఆర్ అవతలకు తరలించే ప్రక్రియ చేపట్టామని తెలిపారు. హైదరాబాద్‌లో మొత్తం ఎలక్ట్రిక్ బస్సులు మాత్రమే తిరిగేలా చూస్తామని శ్రీధర్ బాబు అన్నారు. హైదరాబాద్‌ను 360 డిగ్రీలు కవర్ చేసేలా మెట్రో విస్తరణ చేపట్టాలని నిర్ణయించామన్నారు. అనుమతులు, నిర్వహణలో సమస్యలు రావొద్దనే మెట్రో రైలు ప్రాజెక్టును ప్రభుత్వం టేకోవర్ చేస్తోందని శ్రీధర్?బాబు వివరించారు. జీహెచ్ఎంసీ వార్డుల విభజనలో సమస్యలుంటే పరిష్కరిసా మని ఆయన వెల్లడించారు. జీహెచ్ఎంసీ వార్డుల విభజనలో సమస్యలు ంటే పరిష్కరిస్తాం : మంత్రి శ్రీధర్‌బాబు వార్డుల విభజనలో సమస్యలుంటే పరిష్కరిస్తాం : జీహెచ ఎంసీ వార్డుల విభజనలో సమస్యలుంటే



పరిష్కరిస్తామని మంత్రి శ్రీధర్‌బా బు తెలిపారు. 8 మంది జోనల్ కమిషనర్లను నియమించామన్నారు. హైదరాబాద్ పరిపాలన కోసం ప్రత్యేకంగా ఇద్దరు ఐఏఎస్ అధికారులను నియమించామని తెలిపారు. గత ప్రభుత్వం సిబ్బందిని 33కు పెంచిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో 33 కలెక్టరేట్‌లను నిర్మించింది గానీ వాటిలో సిబ్బంది లేరని దుయ్యబట్టారు. తమ ప్రభుత్వం రాగానే టీజీపీఎస్సీ ద్వారా కలెక్టరేట్లలో సిబ్బంది నియమించామని శ్రీధర్‌బాబు గుర్తుచేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి తూట్లు పొడించిందని విమర్శించారు. ఉపాధి హామీ పథకానికి మహాత్మాగాంధీ పేరు ఉంటే అది కూడా తొలగించారన్నారు.ఓఆర్ఆర్ వరకు కోర్ అర్బన్ రీజియన్ వృద్ధికి జీహెచ్ఎంసీ బిల్లు దోహదం చేస్తుందని శ్రీధర్?బాబు తెలిపారు.

## దట్టంగా అలుముకున్న పొగ మంచు

**హైదరాబాద్ :** హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో



భారీగా పొగమంచు కమ్ముకుంది. శంషాబాద్ -బెంగళూరు జాతీయ రహదారిపై భారీగా వాహ నాలు నిలిచిపోయాయి. జాతీయ రహ దారిపై దాదాపు పది కిలోమీటర్ల మేర వాహ నాల రాకపోకలు నిలిచిపోయాయి. శాభాద్ నుంచి పాలమాకుల వరకు వాహనాలు నిలిచాయి. పొగమంచు కమ్ముకోవడంతో వాహనదారులు తమ వాహనాలను రహదారి పక్కన నిలిపివేశారు. పొగ మంచు కారణంగా ఔటర్ రింగ్ రోడ్డుపై వెళ్లే వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు.మరోవైపు హైద రాబాద్-విజయవాడ జాతీయ రహదారి పైనా పొగమంచు దట్టంగా కమ్ముకుంది. వెళ్తున్న బండ్లు కనిపించక వాహనదా రులు నెమ్మదిగా వెళ్తున్నారు. లైట్ల వెలుతురు లో నెమ్మదిగా ముందుకు సాగుతున్నారు. అబ్దుల్లాపూర్‌మెట్ వద్ద భారీగా కమ్ముకున్న పొగ మంచుతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. అబ్దుల్లాపూర్‌మెట్-ఘట్‌కేసర్ బైపాస్ రహదారిలో పది అడుగుల దూరంలోని వాహనాలు కనిపించని విధంగా పొగ మంచు కురుస్తోంది.

## ఇండోర్ లో నీరు కాదు విషాన్ని పంపిణీ చేస్తోంది

**మధ్యప్రదేశ్ :** మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో కలుషిత నీరు తాగి పలువురు మృతి చెందడంపై కాంగ్రె స్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. అక్కడి పరిపాలన కుంభకరుడిలా నిద్రపోతో ందని మండిపడ్డారు. ఇండోర్ ప్రజలకు నీరు కాకుండా, విషాన్ని పంపిణీ చేస్తోందని బీజేపీ నేత ృత్వంలో ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. మురికిగా, దుర్వాసన వస్తోన్న నీటిపై గతంలో ప్రజలు పదేపదే ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు.బీజేపీపై రాహుల్ విమర్శ లు"ఇండోర్‌లో నీరు కాదు. కేవలం విషాన్ని పంపిణీ చేస్తోంది. అదే సమయంలో అక్కడి పరిపాలన కుంభకరుడిలా నిద్రపోతోంది. దీంతో ఇంటింటా విషాదం అలుముకుంది. పేదలు నిస్సహాయంగా ఉండిపోయారు. దీనికి తోడు బీజేపీ నాయకుల అహంకారపూరిత ప్రకటనలు. బాధిత కుటుంబాలకు ఓదార్పు అవసరం. ప్రభుత్వం దానికి బదులుగా అహంకారాన్ని ప్రదర్శి స్తోంది. మురికిగా, దుర్వాసనతో కూడిన నీటిపై గతంలో ప్రజలు పదేపదే ఫిర్యాదు చేశారు. అయినా ఎందుకు పట్టించుకోలేదు? మురుగు నీరు తాగునీటిలో ఎలా కలిసింది? అలాంటి నీటి సరఫరాను సకాలంలో ఎందుకు నిలిపివేయలేదు? బాధ్యులైన అధికారులు, నాయకులపై ఎప్పుడు చర్యలు తీసుకుంటారు?" అని రాహుల్ గాంధీ ఎక్స్?లో పోస్ట్ చేశారు.అలాగే ఇండోర్‌లో జరిగిన నీటి కాలుష్యం ఘటనకు మధ్యప్రదేశ్?లోని డబుల్ ఇంజిన్ ప్రభుత్వమే బాధ్యత వహించాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. ఇది పరిపాలన, జవాబుదారీతనంలో వైఫల్యం అని ఆరోపించారు. ఒక ప్రాంతంలో దగ్గు సిరప్‌కు సంబంధించిన మరణాలు, మరోచోట ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఎలుకల వల్ల పిల్లలు చనిపోవడం, ఇప్పుడు మురుగునీరు కలిసిన తాగునీటి వల్ల మరణాలు సంభవించాయని విమర్శించారు.మధ్యప్రదేశ్ దుష్పరిపాలనకు కేంద్రంగా మారిందని ఎద్దేవా చేశారు. పేదలు చనిపోయిన ప్రతిసారీ ప్రధాని నరేంద్ర మోదీ మౌనంగా ఉంటారని అన్నారు. "ఇవి ఉచితాల గురించి అడిగిన ప్రశ్నలు కావు. జవాబుదారీతనం కోసం చేస్తున్న డిమాండ్లు. స్వచ్ఛమైన నీరు ఎవరి దయ కాదు. పరిశుభ్రమైన నీరు పొందడం ప్రజల హక్కు. ఈ హక్కును కాలరాసిన బీజేపీ నేత ృత్వంలో డబుల్ ఇంజిన్ ప్రభుత్వం, అధికారులు ఈ ఘటనకు పూర్తిగా బాధ్యత వహించాలి. మధ్యప్రదేశ్ ఇప్పుడు దుష్పరిపాలనకు కేంద్రంగా మారింది" అని బీజేపీ సర్కార్ పై రాహుల్ మండిపడ్డారు.



## బీఆర్ఎస్ సంచలన నిర్ణయం

# అసెంబ్లీ బహిష్కరణ

**హైదరాబాద్, జనవరి 2:** అసెంబ్లీ శీతాకాల సమావేశాలను బాయికాట్ చేయాలని బీఆర్ఎస్ నిర్ణయించింది. ఈ మేరకు మాజీ మంత్రి హరీష్ రావు మీడియాకు తెలియజేశారు. గన్‌పార్క్ వద్ద మీడియాతో మాట్లాడుతూ. అసెంబ్లీ శీతాకాల సమావేశాలను బహిష్కరించాలని బీఆర్ఎస్ నిర్ణయం తీసుకుందన్నారు. అసెంబ్లీ సమావేశాల ను బాయ్ కాట్ చేస్తున్నామని మాజీ మంత్రి స్పష్టం చేశారు. అసెంబ్లీ తీరు చూస్తుంటే శాసనసభ నిబంధనలకు విరుద్ధంగా ఉందని మండిపడ్డారు.బీఏసీ మీటింగ్‌కు ప్రభుత్వం తరపున గంటన్నర లేటుగా వచ్చారని.. అసెంబ్లీలో ప్రతిపక్ష సభ్యులకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీని బూతులమయం చేశారని మండిపడ్డారు. అసెంబ్లీలో ప్రధాన ప్రతిపక్ష పార్టీకి మైక్ ఇవ్వరా అని ప్రశ్నించారు. పార్లమెంటులో మోదీని రాహుల్ గాంధీ తిట్టడంలేదా అని నిలదీశారు. అసెంబ్లీలో తాను సీఎం గురించి మాట్లాడితే తప్పు ఏంటి అంటూ ఫైర్ అయ్యారు. అసెంబ్లీని గాంధీ భవన్‌లాగా, సీఎల్పీ మీటింగ్‌లాగా మార్చారంటూ వ్యాఖ్యలు చేశారు. మూసీ కంపు కంటే సీఎం నోటి నుంచి వచ్చే మాటల కంపు ఎక్కువంటూ విరుచుకుపడ్డారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రా లేక స్ట్రీట్ రౌడీనా అని అన్నారు.రేవంత్ రెడ్డి తెలంగాణ ద్రోహి, నీళ్ల ద్రోహి అని.. కేసీఆర్‌ను ఇష్టం వచ్చినట్లు సీఎం మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీలో రేవంత్ రెడ్డి అడ్డగోలుగా మాట్లాడుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో ఆర్ ఆర్ ట్యాక్స్ నడుస్తోందని ఆరోపించారు. ప్రతి దానికి కమీషన్లు తీసుకుంటున్నారన్నారు. అసెంబ్లీలో తమ గొంతు నొక్కుతున్నారని మాజీ మంత్రి హరీష్ రావు వ్యాఖ్యలు చేశారు.



## జల వివాదాల పరిష్కారానికి కేంద్రం

# సంపూర్ణ సహకారం

**ఢిల్లీ, జనవరి2 :** జల వివాదాల పరిష్కారానికి కేంద్రప్రభుత్వం సంపూర్ణ సహకారం అందజేస్తుందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. తెలుగు రాష్ట్రాల మధ్య జలవివాదాల పరిష్కారానికి ఓ కమిటీని ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. ఆ కమిటీని కేంద్ర జల్‌శక్తి మంత్రిత్వశాఖ నోటిఫై చేసిందని తెలిపారు. కేంద్ర జల వనరుల సంఘం చైర్మన్ నేత ృత్వంలో ఈ కమిటీ పని చేస్తోందని స్పష్టం చేశారు. ఈ కమిటీలో సభ్యులుగా తెలుగురాష్ట్రాల ఇరిగేషన్ అధికారులు ఉన్నారని వివరించారు. ఈ కమిటీలో చైర్మన్లు, చీఫ్ ఇంజినీర్లు ఉన్నారని తెలిపారు. ఈ మేరకు(శుక్రవారం) ఓ ప్రకటన విడుదల చేశారు కిషన్‌రెడ్డి.సంపూర సహకారంతెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య నదీజలాల వినియోగంలో నెలకొన్న వివాదాల పరిష్కారానికి సంబంధించిన కమిటీని ఇవాళ కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ నోటిఫై చేసిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం.. సహకార సమాఖ్య విధానంతో.. గత 11 ఏళ్లుగా తెలుగు రాష్ట్రాల మధ్య నెలకొన్న జలవివాదాల పరిష్కారానికి సంపూర సహకారాన్ని అందిస్తోందని చెప్పుకొచ్చారు. ఇందుకోసం ప్రత్యేకమైన వేదికలను ఏర్పాటుచేసి సమన్వయంతో సమస్యల పరిష్కారానికి బాటలు వేస్తోందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.క ృషా?జలాల వినియోగంపై వాదనలు.ఉదాహరణకు.. 16, జూలై 2025 నాడు ఢిల్లీలో కేంద్ర జలవనరుల శాఖ (జల్‌శక్తి) మంత్రి సీఆర్ పాటిల్ నేత ృత్వంలో జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో.. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొన్న విషయం తెలిసిందే.



## దేశంలో వైట్ కాలర్ ఉగ్రవాదం పెరుగుతోంది

**న్యూ ఢిల్లీ :**దేశంలో 'వైట్ కాలర్' ఉగ్రవాదం పెరుగుతున్న ధోరణి ఆందోళన కలిగిస్తోందని రక్షణమ ంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. అత్యంత విద్యావంతులైన కొందరు సమాజానికి, దేశానికి వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. రాజస్థాన్‌లోని ఉదయ్‌పుర్‌లో భూపాల్ నోబుల్స్ విశ్వవిద్యాలయం 104వ వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమంలో రాజ్‌నాథ్ సింగ్ పాల్గొన్నారు. గతేడాది నవంబర్ 10న దిల్లీలోని ఎర్రకోట సమీపంలో జరిగిన కారు బాంబు పేలుడును ప్రస్తావిస్తూ వైట్ కాలర్ ఉగ్రవాదంపై ఆవేదన వ్యక్తం చేశారు. జ్ఞానంతో పాటు విలువలు, నైతికత ఎంత అవసరమో ఆ ఘటన తెలియజేస్తుందని చెప్పారు. రోగులకు ప్రిస్క్రిప్షన్‌పై '%=ఠ%' అని రాసే వైద్యుల చేతుల్లో ' ఉండటం దురద ృష్టకరమని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. మరోవైపు దేశంలోని డిఫెన్స్ స్టార్టప్‌లు అదుతేమైన పనితీరు కనబరుస్తున్నాయని ఈ సందఠరేగా రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. రాబోయే 15 నుంచి 20 ఏళ్లలో ఆయుధాల తయారీలో భారత్ పూర్తి స్వయం సమ ృద్ధి సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు."వైట్-కాలర్ ఉగ్రవాదం అనే ఆందోళనకరమైన ధోరణి ఈ రోజు దేశంలో పెరుగుతోంది. అత్యంత విద్యావంతులైన వారిలో కొందరు సమాజానికి, దేశానికి వ్యతిరేకంగా పని చేస్తున్నారు. మీరు చూశారు. దిల్లీలో బాంబ్ బ్లాస్ట్ జరిగింది. అది చేసింది ఎవరు ఓ వైద్యుడు. రోగులకు ప్రిస్క్రిప్షన్ పైన ఆర్ఎక్స్ రాసిన తర్వాత వైద్యులు మందులు రాస్తారు.



# అమీన్‌పూర్ పార్కుల్లో స్పెషల్ సానిటేషన్ డ్రైవ్: క్షేత్రస్థాయిలో జోనల్ కమిషనర్ పర్యవేక్షణ





**అమీన్‌పూర్ జనవరి 02: (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ( జిహెచ్ఎంసి) అమీన్‌పూర్ సర్కిల్ పరిధిలో చేపట్టిన 'స్పెషల్ సానిటేషన్ డ్రైవ్' లో భాగంగా శుక్రవారం శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ భోర?డే హేమంత్ సహదేయోరావు , అమీన్‌పూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డి. ప్రదీప్ కుమార్ క్షేత్రస్థాయిలో పర్యటించారు.బిరంగూడ మరియు అమీన్‌పూర్ డివిజన్‌లోని వివిధ పార్కులను సందర్శించిన అధికారులు, అక్కడ జరుగుతున్న పారిశుద్ధ్య పనులను నిశితంగా పరిశీలించారు. ఈ సందరరేగా జోనల్ కమిషనర్ అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు:పారిశుద్ధ్య నిర్వహణ: పార్కుల్లో మరియు కాలనీల్లో పారిశుద్ధ్య నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం వహించకూడదని, ప్రజలకు అసౌకర్యం కలగకుండా నిరంతరం పనులు పర్యవేక్షిం చాలని ఆదేశించారు.హరితహారం – ప్లాంటేషన్: పార్కుల్లో ఖాళీగా ఉన్న ప్రదేశాలను గుర్తించి, అక్కడ మరిన్ని మొక్కలను నాటాలని, పచ్చదనం పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజల భాగస్వామ్యం: పరిసరాల పరిశుభ్రతలో కాలనీ వాసులు కూడా సహకరించాలని కోరారు.ఈ క్షేత్రస్థాయి పర్యటనలో డి.ఇ.ఇ వెంకటరమణ, జిహెచ్ఎంసి కార్యాలయ సిబ్బంది మరియు ఆయా కాలనీల నివాసితులు పాల్గొన్నారు..

## మాజీ మంత్రి , సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావును కలిసిన అమీన్‌పూర్ మాజీ కౌన్సిలర్లు



**అమీన్‌పూర్: జనవరి 02: (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**

నూతన సంవత్సర వేడుకల సందరరేగా సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మున్సిపాలిటీకి చెందిన మాజీ కౌన్సిలర్లు శుక్రవారం మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావును మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసిన ప్రజాప్రతినిధులు హరీష్ రావుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందరరేగా వారు హరీష్ రావును శాలువాతో సత్కరించి, పుష్పగుఛరే (బొకే) అందజేశారు. అమీన్‌పూర్ జి హెచ్ ఎం సి పరిధిలోని పలు అభివ ృద్ధి అంశాలపై ఈ సందరరేగా చర్చించినట్లు సమాచారం. తమపై ఎల్లప్పుడూ ఆదరాభిమానాలు చూపే హరీష్ రావును కలవడం సంతోషంగా ఉందని మాజీ కౌన్సిలర్లు ఈ సందరరేగా పేర్కొన్నారు.హరీష్ రావు కూడా వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ, నిరంతరం ప్రజల పక్షాన ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి క ృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అమీన్‌పూర్ మున్సిపాలిటీకి చెందిన మాజీ కౌన్సిలర్లు బాసెటి క ృష?, బిజిలి రాజు, ప్రమోద్ రెడ్డి, మాజీ కో ఆప్షన్ నెంబర్ యూనిస్,ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

## సరోజనమ్మగుట్ట జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే





**రామచంద్రాపురం జనవరి 02: (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**

సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ముత్తంగి డివిజన్ పరిధిలోని వెలిమల పరిధిలోగల సరోజినమ్మ గుట్ట ఆలయంలో శుక్రవారం నిర్వహించిన జాతర మహోత్సవంలో పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందరరేగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సరోజనమ్మ గుట్టను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ఇప్పటికే ఆలయం వరకు సిసి రోడ్డు నిర్మించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెల్లాపూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రాములు గౌడ్, మాజీ కౌన్సిలర్లు రవీందర్ రెడ్డి, ఒగ్గు సుచరిత కొమురయ్య, రాజ్ కుమార్, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# బొల్లారం పోలీస్ స్టేషన్ ఎత్తివేతపై బీఆర్ఎస్ ఆగ్రహం

**అమీన్‌పూర్ సర్కిల్‌లో విలీనం చేయడాన్ని నిరసిస్తూ భారీ ధర్నా**
**70 వేల జనాభా, 350 పరిశ్రమల భద్రత గాల్లో దీపమేనా?**
**పాత పద్ధతినే కొనసాగించాలని జిన్నారం మాజీ జడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి డిమాండ్.**






**బొల్లారం జనవరి 02: (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**

సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం పరిధిలోని బొల్లారం జీహెచ్ఎంసీ డివిజన్ (272) పరిధిలోని ఐడీఏ బొల్లారం పోలీస్ స్టేషన్‌ను రద్దు చేసి, దానిని అమీన్‌పూర్ పోలీస్ సర్కిల్ పరిధిలో విలీనం చేయడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ శ్రేణులు శుక్రవారం భారీ ధర్నా చేపట్టారు. గాంధీ బొమ్మ సమీపంలో జిన్నారం మాజీ జడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమంలో ప్రభుత్వం తీసుకున్న నిర?యంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తమైంది.చరిత్రను తుడిచేస్తారా?ఈ సందరరేగా మాజీ జెడ్పిటిసి కొలన్ బాల్ రెడ్డి మాట్లాడుతూ.. 40 ఏళ్లకు పైగా చరిత్ర కలిగిన బొల్లారం పోలీస్ స్టేషన్‌ను ఎత్తివేయడం అత్యంత అన్యాయమని అన్నారు. స్థానికంగా 25కు పైగా కాలనీలు, సుమారు 70 వేల జనాభా ఉన్న ఈ ప్రాంతంలో 350 వరకు పరిశ్రమలు ఉన్నాయని గుర్తుచేశారు. ఇంతటి కీలకమైన పారిశ్రామిక ప్రాంతాన్ని అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోకి మార్చడం వల్ల స్థానికులకు రక్షణ కరువవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.వలస కార్మికుల భద్రత ఏది?స్థానికంగా ఉన్న జనాభాలో 80 శాతం మంది ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వలస కార్మికులేనని, ఏదైనా చిన్న సమస్య వచ్చినా ఇప్పుడు కిలోమీటర్ల దూరంలో ఉన్న అమీన్‌పూర్‌కు పరుగులు తీయాల్సిన దుస్థితిని ప్రభుత్వం కల్పించిందని మండిపడ్డారు. పారిశ్రామిక ప్రాంతంలో శాంతిభద్రతల పరిరక్షణకు బొల్లారం పోలీస్ స్టేషన్ ఎంతో కీలకమని, ప్రభుత్వం వెంటనే తన నిర?యాన్ని వెనక్కి తీసుకుని పాత పద్ధతినే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలను మరింత ఉధ ృతం చేస్తామని హెచ్చరించారు. పాల్గొన్న నాయకులు:ఈ కార్యక్రమంలో జిన్నారం మాజీ ఎంపీపీ కొలన్ రవీందర్ రెడ్డి, బొల్లారం మాజీ కౌన్సిలర్లు వి. వేణుగోపాల్ రెడ్డి, టి. సాయికిరణ్ రెడ్డి, బీరప్ప యాదవ్, సతీష్, శ్రీకాంత్ యాదవ్, పార్టీ సీనియర్ నాయకులు బి. జైపాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రత్నం, యాదగిరి, వివిధ వార్డుల మాజీ సభ్యులు, బీఆర్ఎస్ కార్యకర్తలు మరియు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

## చేగుంట మండల ఉపసర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడిగా మహమ్మద్ రఫీ





**చేగుంట జనవరి 2 మెదక్ టుడే న్యూస్** చేగుంట మండల ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు ఎన్నికలు నిర్వహించడం జరిగినది. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాట్లాడుతూ దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు ఈరోజు ఉపసర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు ఎన్నికలు నిర్వహించడం జరిగిందని అన్నారు. ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షుని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని అన్నారు. ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా మహమ్మద్ రఫీ,ఉపాధ్యక్షుడిగా రాపాకుల సత్య గౌడ్,ప్రధాన కార్యదర్శిగా చౌదరి శ్రీనివాస్,కోశాదారిగా కశ బోయిన సిద్ధిరాములు,ఎన్నుకోవడం జరిగిందని వారు వెల్లడించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు స్రవంతి సతీష్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వడ్ల నవీన్ కుమార్, వివిధ గ్రామాల ఉపసర్పంచులు పాల్గొన్నరని వెల్లడించారు అందరికీ శుభాకాంక్షలు తెలిపినారు

# శబ్దం నుంచి నిశ్శబ్దం వరకు

**వినూత్న కార్యశాలకు వేదిక కానున్న గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ**
**పరిశ్రమ సంసిద్ధతపై విద్యార్థులకు అవగాహన.**

**పటాన్చెరు జనవరి: 02 (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**

హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ విద్యార్థులను పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా సంసిద్ధం చేసే లక్ష్యంతో, 'శబ్దం నుంచి నిశ్శబ్దం వరకు %--% విజయం నుంచి ఆత్మపరిశీలన వైపు ఒక ప్రయాణం' పేరిట ఈనెల 9న (శుక్రవారం) ఒకరోజు కార్యశాలను నిర్వహించనున్నారు. ఈ విషయాన్ని కార్యశాల సమన్వయకర్త డాక్టర్ శ్రీకాంత్ గటాడి శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు.ప్రిన్స్‌టన్ క్రోమాటోగ్రఫీ ఇంక్, స్వాస్థ్య హబ్ లతో కలిసి నిర్వహిస్తున్న ఈ కార్యశాలలో టారో హీలర్, సంఖ్యాశాస్త్ర నిపుణురాలు, జీవిత లక్ష్యం, మనస్తత్వ కోచ్, ఎనర్జీ వెల్నెస్ మెంటార్ లిప్పీ భల్లాతో పాటు ప్రిన్స్ టన్ క్రోమాటోగ్రఫీ ఇంక్ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ నవీన్ కుమార్ కొట్టాక్కి ప్రధాన వక్తలుగా పాల్గొంటారని తెలియజేశారు.స్వీయ-అవగాహనతో కూడిన శాస్త్రీయ ఆలోచన, అంతర్గత సమతుల్యత ద ృష్టి, ఉత్పాదకత, నిర?యం తీసుకోవడం, వ ృత్తిపరమైన నైపుణ్యాన్ని ఎలా ప్రభావితం చేస్తుందో అర్థం చేసుకోవడానికి ఫార్మసీ విద్యార్థులకు ఈ కార్యశాల సహాయపడనుందన్నారు. అనుభవపూర్వక కార్యకలాపాల ద్వారా, మానసిక ద ృష్టి, శ్వాస నియంత్రణ, శక్తి అవగాహన, చేతన చర్య వంటి భావనలను ఇందులో పాల్గొన్నవారు అన్వేషించడంతో పాటు ఔషధాలలో సమతుల్య తను పునరుద్ధరించడం, మనస్సులో సమతుల్యతను కాపాడుకోవడం మధ్య సారూప్యాలను గుర్తిస్తారని తెలిపారు. కీలకమైన కార్యకలాపాలైన భావోద్వేగ భారాన్ని గుర్తించడం, శ్వాస ద్వారా ద ృష్టిని నియంత్రించడం, వ్యక్తిగత శక్తి నమూనాలను అర్థం చేసుకోవడం, ప్రతిచర్య నుంచి బుద్ధిపూర్వక ప్రతిస్పందనలకు మారడానికి విద్యార్థులకు వీలు కల్పించనున్నారు. ఫార్మా (ఫార్మా) ఫ్రేమ్ వర్కును సాధన, సంపూర? ఆరోగ్యం, చర్య, పునరావ ృత సాధన, శ్వాస మీద ధ్యాస, లక్ష్యానికి అనుగుణంగా పనిచేయడం వంటివన్నీ వివరిస్తారని డాక్టర్ శ్రీకాంత్ తెలిపారు.ఇందులో పాల్గొన్న విద్యార్థులంతా, ఏకాగ్రతను పెంపొందించడానికి, పరధ్యానాలను నియంత్రించడానికి, నిర?యాలపై శక్తి ప్రభావాలను గుర్తించడానికి, తార్కిక తార్కికతను స్వీయ-అవగాహనతో అనుసంధానించడానికి తగిన నైపుణ్యాలను పొందనున్నట్టు ఆయన వెల్లడించారు.

# నాణ్యత గల ఉపాధ్యాయులను తయారు చేయాలి

**మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు**
**తెలంగాణ రాష్ట్రంలో విద్యలో మెదక్ జిల్లాను మొదటి స్థానంలో ఉండాలి**
**శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు**
**11 కోట్ల రూపాయలతో నూతన డైట్ కళాశాల భవనానికి భూమి పూజ**



**మెదక్.. హావెలి ఘనపూర్ జనవరి 2 మొదటి టుడే న్యూస్ ప్రతినిధి**



మెదక్ జిల్లా హవేల్ ఘనపూర్ మండలంలోని డైట్ కళాశాల వద్ద నూతన డైట్ కళాశాల భవనానికి హాస్టల్ మెస్ లకు స్థానిక ఎమ్మెల్యే మైన%శీ%పల్లి రోహిత్ రావు ,మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావులు భూమి పూజ చేశారు.ఈ సందరరేగా మెదక్ ఎంపీ మాధవని రఘునందన్ రావు మాట్లాడుతూ మెదక్ జిల్లాలో నాణ్యమైన ఉపాధ్యాయులను తయారుచేసి సమాజానికి అందించాలన్నారు. ఉపాధ్యాయ వ ృత్తి పవిత్రమైనదని, ఉపాధ్యాయ వ ృత్తి వల్ల సమాజాన్ని మార్చే శక్తి ఉంటుందన్నారు. వచ్చే విద్యా సంవత్సరానికి కల్లా నూతన భవన నిర్మాణం జరిగి తరగతులు మొదలు కావాలని తెలిపారు.ఈ సందరరేగా మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ లో మాట్లాడుతూ మెదక్ జిల్లా లో 11 కోట్ల రూపాయల తో నూతన డైట్ కళాశాల భవనానికి భూమి చేయడం జరిగిందన్నారు.తెలంగాణ రాష్ట్రంలోని మెదక్ జిల్లా ను విద్యలో మొదటి స్థానంలో ఉంచుతామన్నారు. చదువుకోవడం వల్లనే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని, చదువుకోవడం వల్ల మానవ వికాస%శీ% జరుగుతుందన్నారు.జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ డైట్ కళాశాల ఉపాధ్యాయలను తయారు చేసే కారా?నా కావాలన్నారు. రానున్న విద్యా సంవత్సరానికి నూతన భవనాన్ని అందించే ప్రణాళికలు చేశామన్నారు.ఈ కార్యక్రమంలో. మెదక్ ఆర్డీవో రమాదేవి.డైట్ కళాశాల ప్రిన్సిపల్ రాధా కిషన్, హవేలీ ఘన్పూర్ సర్పంచ్. సాయిలు, , సంబంధిత ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నార

# రాష్ట్రస్థాయి పోటీలకు 64 మంది క్రీడాకారులు, క్రీడాకారిణీలు ఎంపిక

**చేగుంట జనవరి 2 మెదక్ టుడే న్యూస్**

చేగుంట మండల కేంద్రంలో మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియం గ్రౌండ్లో జరిగిన మెదక్ జిల్లా స్థాయి అండర్ 15 సెమీ టాకిల్ బాల బాలికల అండర్ 18 టాకిల్ రగ్బీ పోటీలకు జిల్లా నలుమూలల నుండి దాదాపు 200 మంది క్రీడాకారులు క్రీడాకారణాలు పాల్గొనగా అందులో నుంచి మంచి ప్రతిభ చూపిన 16 మంది బాలికలు 16 మంది బాలురను సెలెక్ట్ చేయడం జరిగిందనీ కోచ్ కరణం గణేష్ రవికుమార్ తెలిపారు.అండర్ 15 బాలికల విభాగంలో ఎంపికైన వారు కీర్తన, నందిని, నికిత, శ్రీకారుణ్య, కల్పన, హరిణి సింగ్, లావణ్య, వర్షశ్రీ, దివ్య, నందిని, నమ్రిన్, కృతిక,స్టాండ్ బై గా సూర్తి, శ్రీవల్లి, కల్పన అండర్ 15 బాలుర విభాగంలో ఎంపికైన వారు వేణుగోపాల్,అక్షయ్, కుమార్, సాయి రెశ్వంత్, జీవన్,రఘునందన్, సాత్విక్, హర్షవర్ధన్, రాజేష్, యశ్వంత్,



గౌతం, స్టాండ్ పైగా ప్రవీణ్, భరత్, ధనుష్ ఎంపికైనారు అండర్ 18 బాలికల విభాగంలో ఎంపికైన వారు వందన,సారీబా,లేఖ, మమత, జోష?, భవాని, లక్ష్మీదేవి, వైష?వి, అమూల్య, మహేష్, నవీన్, నరేష్, పీడీలు ప్రవీణ్,చంటి, సరిత, శిల్ప, భాగ్యశ్రీ, రజిత, అనీలా పాల్గొన్నారు. దివ్య,వర్షశ్రీ, రాణి,స్టాండ్ బై గా సుప్రియ,కీర్తన,మాయవతి అండర్ 18 బాలుర విభాగంలో ఎంపికైన వారు విషు? శ్రీ చరణ్, రామాంజనేయులు, అరవింద్, ప్రశాంత్, అనిల్, కెవిన్, రంజిత్, ఆదర్శ్, విషు?, పండరి, ఇందల్ సింగ్, ధీరజ్, స్టాండ్ బైగా అజయ్, అక్షిత్,రాకేష్ ఈ కార్యక్రమంలో చేగుంట గ్రామ సర్పంచ్ స్రవంతి సతీష్, ఉపసర్పంచ్ రఫీక్,జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ కృషా?రెడ్డి రెఫరీలు

# పటాన్‌చెరులో బీఆర్ఎస్ ఫ్లెక్సీల చింపివేత: ప్రజాస్వామ్యంపై దాడి అని ఆదర్శ్ రెడ్డి ఆగ్రహం.

**పటాన్‌చెరు, జనవరి 02: (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఏర్పాటు చేసిన నూతన సంవత్సర శుభాకాంక్షల ఫ్లెక్సీలను దుండగులు చించివేయడంపై బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈ చర్యను ప్రజాస్వామ్యంపై జరిగిన దాడిగా ఆయన అభివరి?ంచారు. ?అసహ్యకరమైన రాజకీయం:పటాన్‌చెరు, అమీన్‌పూర్ జిహెచ్ఎంసి తో పాటు జాతీయ రహదారి వెంట ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను అర్ధరాత్రి వేళ గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేయడం దురదృష్టకరమని ఆయన అన్నారు. కేవలం బీఆర్ఎస్ ఫ్లెక్సీలను మాత్రమే లక్ష్యంగా చేసుకోవడం వెనుక కుట్ర దాగి ఉందని, ముఖ్యంగా మాజీ మంత్రి హరీశ్ రావు అన్న ఉన్న



ఫ్లెక్సీలపై దాడి చేయడం అసహ్యకరమైన చర్య అని ఖండించారు?పోలీసులకు డిమాండ్: రాజకీయాల్లో ఆరోగ్యక రమైన వాతావరణం ఉండాలి కానీ, ఇలాంటి చిల్లర పనులతో కార్యకర్తల మనోభావాలను దెబ్బతీయడం సరికాదని ఆయన హితవు పలికారు. ఈ ఘటనపై పోలీసులు తక్షణమే స్పందించి, సీసీటీవీ ఫుటేజీల ఆధారంగా నిందితులను గుర్తించి వారిపై కఠిన కేసులు నమోదు చేయాలని ఆదర్శ్ రెడ్డి డిమాండ్ చేశారు..

# కొల్లూరు పోలీస్ స్టేషన్‌లో అవినీతి బాగోతం

**లంచం తీసుకుంటూ ఎస్ఐ రెడ్‌హ్యాండెడ్ అరెస్టు**






**రామచంద్రపురం జనవరి: 02 (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**

సంగారెడ్డి జిల్లా, కొల్లూరు పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న సబ్‌ఇన్‌స్పెక్టర్ ఎం. రమేష్‌ను తెలంగాణ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు శుక్రవారం రెడ్‌హ్యాండెడ్‌గా అరెస్టు చేశారు. లంచం తీసుకుంటున్న సమయంలో దాడులు నిర్వహించి రూ.20 వేల నగదును స్వాధీనం చేసుకున్నారుపీడీఎస్ బియ్యం అక్రమ తరలింపుకు సంబంధించిన కేసులో లారీ యజమానిపై 508/2025 కేసు (బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 318(4), ఎస్సెన్షియల్ కమోడిటీస్ యాక్ట్ సెక్షన్ 7) కొల్లూరు పోలీస్ స్టేషన్‌లో నమోదైంది. ఈ కేసులో లారీ యజమాని పేరు తొలగించేందుకు ఎస్ఐ రమేష్ రూ.30 వేల లంచం డిమాండ్ చేసినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. ఇందులో భాగంగా డిసెంబర్ 17న రూ.5 వేలు తీసుకుని, మిగిలిన మొత్తాన్ని ఇవ్వాలని ఒత్తిడి చేసినట్లు పేర్కొన్నారు.లంచం డిమాండ్ కొనసాగడంతో బాధిత లారీ యజమాని ఏసీబీని ఆశ్రయించాడు. వారి సూచనల మేరకు శుక్రవారం కొల్లూరు పోలీస్ స్టేషన్‌లో రూ.20 వేలు అందజేస్తుండగా ఎస్ఐ రమేష్‌ను ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ ఘటన పోలీస్ శాఖలో తీవ్ర చర్చకు దారి తీసింది. ఇప్పటికే పలు ఆరోపణలతో ఎస్ఐ రమేష్ బదిలీ జాబితాలో ఉన్నట్లు సమాచారం.విధి నిర్వహణలో అవినీతికి పాల్పడి అక్రమ లాభం పొందినట్లు నిర్ధారణ కావడంతో నిందిత ఎస్ఐని అరెస్టు చేసి హైదరాబాద్‌లోని అదనపు ప్రత్యేక న్యాయస్థానం ( ఎస్ పి ఈ%ఆ% ఏసిబి కేసులు) ముందు హాజరుపర్చనున్నట్లు ఏసీబీ మెదక్ రేంజ్ డీఎస్పీ సుదర్శన్ తెలిపారు. ఎస్ఐకు సంబంధించిన ఆస్తులపై కూడా విచారణ కొనసాగుతోందన్నారు

# జర్నలిస్టుల అక్రిడిటేషన్ సమస్య: ప్రభుత్వం సవరణకు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి సిఫార్సు

**పటాన్చెరు జనవరి: 02 (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**

జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల విషయంలో తక్షణ పరిష్కారం అవసరం అని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. గతంలో ఉన్న జీఓ నంబర్ 239 ప్రకారం 23 వేల అక్రిడిటేషన్ కార్డులు ఇచ్చిన నేపథ్యంలో, తాజాగా జారీ చేసిన జీవో నెంబర్ 252 కారణంగా 13 వేల కార్డులు తగ్గుతున్నందున జర్నలిస్టుల మధ్య విభజన ఏర్పడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ సందరరేగా, ఉమ్మడి మెదక్ జిల్లా టీయూడబ్ల్యూజే ప్రధాన కార్యదర్శి యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలో నాయకులు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. డెస్క్ జర్నలిస్టులు, బ్యూరో జర్నలిస్టులు వేరుగా రెండు కార్డుల విధనం ప్రవేశపెట్టడం జర్నలిస్టుల హక్కులను పరిమితం చేస్తుందని



ఆయన తెలిపారు.టీ యు డబ్ల్యూ జే హెచ్ 143 జిల్లా నాయకులు ఈ సమస్యపై శాసనసభలో చర్చించవలసిందిగా, జీఓ సవరణకు మద్దతుగా నిలవాలని కోరారు. ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ, జీవో 252 సవరిస్తూ జర్నలిస్టులకు న్యాయం చేయాలని ప్రభుత్వానికి సిఫార్సు చేస్తానని అన్నారు.

ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే హెచ్ 143 జిల్లా ఉపాధ్యక్షులు రాఘవరెడ్డి, నారాయణ, జింకల శ్రీను, కిశోర్, మన్నె కుమార్, అజయ్,మదన్,ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు భద్రత వారోత్సవాలు.

**ప్రభాతదర్శిని బాన్సువాడ ప్రతినిధి.**

రోడ్డు భద్రత మాసోత్సవాలు 2026 లో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. రవాణా శాఖ జిల్లా అధికారి జే శ్రీనివాస్ ఆదేశాల మేరకు శుక్రవారం ఎస్ఆర్ఎంకే డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ గంగాధర్, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ అసద్ పారుక్ ల అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.రోడ్డు భద్రత ప్రాముఖ్యతను రవాణాశాఖ అధికారులు విద్యార్థులకు వివరించారు. రోడ్డు ప్రమాదంలో గోల్డెన్ అవర్ ప్రాముఖ్యత కు ప్రభుత్వం అందించే ప్రోత్సాహాల గురించి వివరించారు.అనంతరం విద్యార్థులతో రహదారి



భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు.కళాశాలల ప్రిన్సిపల్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని



ద్విచక్ర వాహనంపై ప్రయాణించేటప్పుడు హెల్మెట్ ధరించాలని, తల్లిదండ్రులు హెల్మెట్ ధరించేలా చేయడం పిల్లల బాధ్యత అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన పదవ తరగతి మిత్ర బృందం



**చేగుంట జనవరి 2 మెదక్ టుడే న్యూస్**

చేగుంట మండలం, కర్ణంపల్లి గ్రామంలో తమ మిత్రుడు జనగామ సుధాకర్ గౌడ్ అకాలంగా మరణించడం తో తమ పదవ తరగతి మిత్రులు వారి కుటుంబానికి ఆర్థిక సహాయంగా 38000 రూపాయలు అందించారు. వారిలో రాజా గౌడ్, శ్రీనివాస్ గౌడ్, సుధాకర్, రవీందర్ చందు, యాదిరామగౌడ్, మల్లేశం, బాలరాజు,సంజీవరెడ్డి, అశోక్, విఠల్ నాయక్, సురేందర్ రెడ్డి, ఎల్లం, నరేశ్, సత్యం, కిష్టయ్య, కిషోర్ కుమార్ గౌడ్, సంతోష్ కుమార్, రాణెమ్మ, రజినీ దాస్, చంద్రకళ(కేపీ)సంతోష్, రమేశ్, అత్తర్ , కుమార్ గౌడ్, లాలయ్య, పి.శ్రీనివాస్ . నాగరాజు గౌడ్, సుభాష్, మొదలగు వారు పాల్గొన్నారు

# నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని స్పందించి

**- బ్లాంకెట్స్ అందించిన అధికారులు ప్రజా ప్రతినిధులు, పాత్రికేయులకు కృతజ్ఞతలు కలెక్టర్ రాహుల్ రాజ్**

**మెదక్ జనవరి 2 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**





శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ నూతన సంవత్సరం సందరరేగా బొకేలు, శాలువాలకు బదులు విద్యార్థులకు చలి నుంచి రక్షణ పొందే బ్లాంకెట్స్ అందించాలని ఒక ప్రణాళిక తోటి ముందుగానే సమాచారం అందించిన మేరకు స్పందించి పెద్ద ఎత్తున బ్లాంకెట్స్ అందించినందుకు జిల్లా అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు పాత్రికేయులకు ప్రతి ఒక్కరికి కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు. వివిధ సంక్షేమ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు 2500 బ్లాంకెట్స్ అవసరం ఉన్నాయని సుమారు 1000 కి పైగా బ్లాంకెట్స్ రావడం జరిగిందని విద్యార్థులకు వెంటనే పంపిణీ చేయనున్నట్లు వివరించారు.

# మృతురాలి కుర్రు భుదమ్మ కుటుంబానికి 5000 ఆర్థిక సాయం



**మెదక్.. రామాయంపేట మండలం జనవరి 2 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** రామయంపేట్ మండల పరిధిలోని రాయిలాపూర్ గ్రామానికి చెందిన కుర్రు భుదమ్మ మరణించడం జరిగింది. అట్టి విషయాన్ని తెలుసుకున్న గ్రామ సర్పంచ్ గట్టు సుశీల కుమారుడైన ప్రముఖ సంఘ సేవకుడు గట్టు ప్రశాంత్ ఆధ్వర్యంలో మృతురాలు కుటుంబానికి సర్పంచి సుశీల చేతుల మీదుగా 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. ఆర్థిక సాయం అందజేసిన గట్టు ప్రశాంత్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు మెంబర్లు మ్యదరి సిద్దరాములు, పొచమైన శ్రీనివాస్ కుర్రు చిన్న భుదమ్మ మృతురాలి కుటుంబ సభ్యులు ఉన్నారు.

# ఇసుక దళారులకు ప్రభుత్వం చెక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు





**మెదక్ జనవరి 2 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**

ప్రజలకు సరసమైన ధరలకు ఇసుకను అందుబాటులోకి తీసుకురావడానికి సాండ్ బజార్ ఏర్పాటుమెదక్ జిల్లా కేంద్రంలో సాండ్ బజార్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ,అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయడం, సరసమైన ధరలకు ఇసుక అందించడం, మరియు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయడానికి సాండ్ బజార్ ప్రారంభించడం జరిగిందని మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు పేర్కొన్నారు. శుక్రవారం మెదక్ జిల్లా కేంద్రంలో మెదక్ నియోజకవర్గానికి సంబంధించిన సాండ్ బజార్ ను మెదక్ మార్కెట్ కమిటీ మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, తో కలిసి ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ప్రారంభించారు మెదక్ సాండ్ బజార్ ఏర్పాటుపై ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు అవసరం అయ్యే ఇసుక సమస్య తీరినట్లేనన్నారు. టన్ను ఇసుక 12వందలు చెల్లించాలని, ఇసుక కావాల్సిన వారు 155242కి టోల్ ఫ్రీ నెంబర్ కి సంప్రదించాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారుజిల్లా కలెక్టర్ రాహుల్రాజ్ మాట్లాడుత అతి త్వరలో కమర్షియల్ ప్రైవేటు గవర్నమెంట్ పనులకు ఇసుక తీసుకోవచ్చు అన్నారు ఇసుక అందుబాటులోకి తీసుకు వస్తున్నట్లు తెలిపారు, ఈరోజు ఇందిరమ్మండ్ల కోసం

ఈ సాండ్ బజార్లో 1100 మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో ఉందని, తెలిపారు

ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక కోసం టన్ను దర 1200 రూపాయలు చొప్పున నాలుగు టన్నులు ట్రాక్టర్లకు ఇస్తామన్నారు ఇసుక అక్రమ రవాణాలకు అడ్డుకట్ట వేసేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామన్నారు

మెట్రిక్ టన్ను1600 రూపాయలతో ప్రభుత్వ పనుల కోసం వెబ్సైట్లో అందుబాటులోకి తెస్తామన్నారు

లబ్ధిదారులు బ్లాకులో 2000 రూపాయలు కొంటున్న ఇసుక సాండ్ బజార్లో కేవలం1200 రూపాయలకు మెట్రిక్ టన్ను దొరుకుతుందన్నారు ప్రతి ఒక్కరూ టీజీ సాండ్ వెబ్సైట్లో బుక్ చేసుకోవాలన్నారు .లక్ష రూపాయలు చేసే ఇసుక కేవలం 50 వేల రూపాయలకే సాండ్ బజార్లో దొరుకుతుందని లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని కలెక్టర్ వివరించారుఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీవో రమాదేవి, ఏ.డి మైన్స్ సంజయ్ కుమార్, పిడి హౌసింగ్ మాణిక్యం తాసిల్దార్ లక్ష్మణ బాబు, మైనింగ్ ప్రాజెక్టు ఆఫీసర్ హరిబాబు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.


## వల్లభనేని వంశీకి బిగ్ రిలీఫ్-హైకోర్టు కీలక ఆదేశాలు

**విజయవాడ:**వైసీపీ నేత వల్లభనేని వంశీకి బిగ్ రిలీఫ్. మాచవరం పోలీసు స్టేషన్ లో నమోదైన కేసులో కొంత కాలంగా వంశీ అజ్ఞాతంలోకి వెళ్లారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వంశీ పైన ఉన్న కేసుల్లో అరెస్ట్ అయ్యారు. సుదీర్ఘ కాలం జైలులో ఉన్నారు. తరువాత బెయిల్ పైన బయటకు వచ్చారు. కాగా, కిందటి నెలలో మాచవరం పోలీసు స్టేషన్ లో వంశీ పైన మరో కేసు నమోదైంది. కాగా.. ఇప్పుడు హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది.

వల్లభనేని వంశీకి హైకోర్టులో రిలీఫ్ దక్కింది. వంశీని ప్రధాన నిందితుడిగా పేర్కొంటూ డిసెంబరు 17న విజయవాడ మాచవరం స్టేషన్లో హత్యాయత్నం కేసు నమోదైంది. వంశీతో పాటు మరి కొందరి పేర్లను పోలీసులు నిందితులుగా నమోదు చేశారు. గత ఏడాది జూన్ 7న సునీల్పై దాడి చేయాలని వంశీ తన అనుచరులను రెచ్చగొట్టారని ఆరోపణలు ఉన్నాయి. ఈ కారణంగానే ఆయన అనుచరులు సునీల్పై దాడి చేశారని కేసు నమోదైంది. ఈ కేసులో ఇటీవల వల్లభనేని వంశీ ఇంటికి వెళ్లిన పోలీసులు సమన్లు ఇచ్చేందుకు ఇవ్వాలనుకున్నారు. ఆ సమయంలో ఆయన ఇంట్లో లేరు. వంశీ అనుచరులు కూడా అజ్ఞాతంలోకి వెళ్లిపోయినట్లు ప్రచారం సాగింది. కాగా, అటె ముందస్తు బెయిల్ కోసం వల్లభనేని వంశీ హైకోర్టును ఆశ్రయించారు.పిటీషన్ లో పోలీసులు తనను అరెస్టు చేయకుండా ఆదేశాలివ్వాలంటూ వంశీ న్యాయస్థానాన్ని కోరారు. ఈ పిటిషన్‌ను లంచ్ మోషన్‌గా విచారణ చేయాలని అభ్యర్థించారు. అయితే, పిటిషన్‌ను అత్యవసరంగా విచారణ చేసేందుకు నిరాకరించిన హైకోర్టు.. మాచవరం పోలీస్ స్టేషన్‌లో నమోదై న కేసు వివరాలను తమ ముందు ఉంచాలని పోలీసులను ఆదేశించింది. కాగా, హైకోర్టులో విచారణలో భాగంగా కీలక ఆదేశాలు జారీ అయ్యాయి. వంశీని అరెస్ట్ చేయవద్దని హైకోర్టు మధ్యంతర ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణ వెకేషన్ బెంచ్ విచారణ చేస్తుంది అని న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ కేసులో వంశీ కోసం పోలీసులు గాలిస్తున్నారు. వంశీ ఫోన్ కూడా స్విచాఫ్ చేసినట్లు తెలుస్తోంది. కాగా.. ఇప్పుడు హైకోర్టు ఇచ్చిన ఆదేశాలతో

## గుంటూరు విజయవాడ నగరాలకు భారీ శుభవార్త చెప్పిన రాజధాని అమరావతి

**గుంటూరు** :ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి రాజధాని అమరావతిపై ఫోకస్ చేస్తుంది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో మూడు రాజధానుల నిరయంతో ఏపీ రాజధాని ప్రాంతాన్ని నిర్లక్ష్యం చేశారు. రాజధాని అమరావతిని అభివృద్ధి చేయలేదు. దీంతో రాజధాని అమరావతిపై నీలినీడలు కమ్ముకున్నాయి. అక్కడ అంతకు ముందు జోరుగా జరిగిన నిర్మాణాలు నిలిచిపోయాయి. రియల్ ఎస్టేట్ మార్కెట్ ఒక్కసారిగా కుప్పకూలింది.విజయవాడ–గుంటూరులలో మళ్ళీ రియల్ బూమ్ఎంతోమంది కాంట్రాక్టర్లు, రియల్టర్లు తీవ్ర నష్టాలలో మునిగిపోయారు. ఇక తాజాగా కూటమి ప్రభుత్వం వచ్చిన నాటి నుండి ఆంధ్రప్రదేశ్



రాజధాని అమరావతిలో అభివృద్ధి పనులు ఊపందుకోవడంతో మళ్ళీ విజయవాడ, గుంటూరు ప్రాంతాలలో రియల్ వ్యాపారం కొత్త ఊపిరి పోసుకుంటుంది. విజయవాడ–గుంటూరు జాతీయ రహదారి ఇప్పుడు రియల్ ఎస్టేట్ కేంద్రంగా రూపుదిద్దుకుంటోంది. 2014 తర్వాత గతంలో టీడీపీ పాలించిన సమయంలో కనిపించిన ఉత్సాహం మళ్లీ ప్రస్తుతం స్పష్టంగా కనిపిస్తోంది.వారం రోజుల్లో 20కిపైగా కొత్త అపార్ట్‌మెంట్ ప్రాజెక్టులకు భూమిపూజగత వారం రోజుల్లోనే ఈ కారిడార్‌లో దాదాపు 20కిపైగా కొత్త అపార్ట్‌మెంట్ ప్రాజెక్టులకు భూమిపూజ జరగడం మళ్ళీ ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుంది అన్న భావనకు ఊపిరి పోస్తుంది.రాజధాని నిర్మాణ పనుల పునరుద్ధరణ, మౌలిక సదుపాయాల కల్పనపై ప్రభుత్వం ప్రత్యేకద ృష్టి సారించడంతో మళ్ళీ రాజధాని అమరావతి ప్రాంతంపై ప్రజల ద ృష్టి మళ్ళుతుంది. సొంతింటి కలను నిజం చేసుకోవాలనుకునే మధ్యతరగతి ప్రజలు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు ఈ ప్రాంతంవైపు మొగ్గు చూపుతున్నారు. పెరిగిన నిర్మాణాల జోరుముఖ్యంగా కాజ, మంగళగిరి, పెదకాకాని పరిసరాల్లో ఆధునిక నిర్మాణాల జోరు అధికమైంది. ఇక్కడ కేవలం సాధారణ అపార్ట్‌మెంట్లే కాకుండా, అత్యాధునిక సౌకర్యాలతో కూడిన గేటెడ్ కమ్యూనిటీ ఫ్లాట్లకు కూడా డిమాండ్ విపరీతంగా పెరిగింది. హైవేకు ఇరువైపులా సర్వీస్ రోడ్ల విస్తరణతో పాటు, మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల వేగం పెరిగింది.ఏడాది కాలంగా స్తబ్ధుగా ఉన్న మార్కెట్ ఒక్కసారిగా పుంజుకుని, కొనుగోలుదారుల సందడితో కళకళలాడుతోంది. నివాస ప్రాంతాలకే కాకుండా కమర్షియల్ స్పేస్‌కు కూడా ఇక్కడ భారీగా గిరాకీ ఏర్పడింది. మల్టీప్లెక్స్‌లు, కార్పొరేట్ హాస్పిటల్స్, ప్రధాన బ్రాండెడ్ షోరూమ్‌లు ఈ హైవే వెంట పెట్టేందుకు ఆసక్తి చూపు తున్నాయి. భూముల ధరలు అధికంగా ఉన్నప్పటికీ, భవిష్యత్తులో ఈ ప్రాంతం ఒక భారీ

## డోన్ట్ మిస్.. గుడ్ ఛాన్స్: ఏపీలోని అన్ని స్కూళ్లల్లో 5 నుంచి

**అమరావతి** : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం– జనసేన– భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి ప్రభుత్వం.. తల్లిదండ్రులకు గుడ్ న్యూస్ చెప్పింది. వారి పిల్లల ఆధార్ కార్డు అప్ డేట్ కోసం రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కాలేజీల్లో మరో విడత ప్రత్యేక శిబిరాలను నిర్వహించబోతోంది.ఈ ఆధార్ క్యాంపులు ఈ నెల 5వ తేదీన ఆరంభం కానున్నాయి. 9వ తేదీ వరకు కొనసాగనున్నాయి. నవంబర్, డిసెంబర్ లల్లో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఆధార్ క్యాంపులు జరిగాయి. అయినప్పటికీ– ఆధార్ కార్డు వివరాలను అప్ డేట్ చేసుకోని పిల్లల సంఖ్య లక్షల్లో ఉంటోంది. మొత్తం 16.51 లక్షల మంది విద్యార్థులు ఉండగా.. ఇప్పటివరకు 5.94 లక్షలు పూర్తయ్యాయి. ఇంకా 10.57 లక్షలు పెండింగ్ లో ఉన్నాయి. వారి ఆధార్ కార్డులు అప్‌డేట్ కాలేదు.దీంతో మరో విడత తమ పిల్లల ఆధార్ కార్డు అప్ డేట్ చేసుకోవడానికి తల్లిదండ్రులకు అవకాశం కల్పించింది ప్రభుత్వం. వారందరూ కూడా తమ ఆధార్ కార్డును అప్ డేట్ చేసుకోవాల్సి ఉంటుంది. లేకపోతే కార్డు ఇన్ యాక్టివ్ అవుతుంది. 5 నుంచి 17 సంవత్సరాల లోపు పిల్లలు తమ బయోమెట్రిక్, ఇతర వివరాలను ఈ క్యాంపుల ద్వారా అప్‌డేట్ చేసుకోవచ్చు. 15 నుంచి 17 ఏళ్ల జూనియర్ కాలేజ్ విద్యార్థులు తప్పనిసరిగా బయోమెట్రిక్ అప్‌డేట్ చేయించుకోవాలి.




బయోమెట్రిక్ అప్ డేట్ లేకపోతే నీట్, జేఈఈ వంటి పరీక్షలకు అనుమతి లభించకపోవచ్చు.

విద్యార్థులు తమ సమీప పాఠశాల / జూనియర్ కాలేజీలో జరిగే ఆధార్ స్పెషల్ క్యాంప్‌కు హాజరుకావాలి. పాఠశాలలు, కాలేజీ సిబ్బంది ఈ విషయంపై విద్యార్థులను అవగాహన కల్పించాలి. వారికి అవసరమైన సదుపాయాలు ఏర్పాటు చేయాలి. ఈ క్యాంపుల సమయంలో నియమిత సిబ్బందిని ఇతర పనులకు నియమించకూడదు.

## జేఎన్‌టీయూ హాస్టల్‌లో విద్యార్థి ఆత్మహత్య



**అమరావతి** : ఏపీలో మరో మరో విద్యార్థి ఆత్మహత్యచేసుకున్నాడు,. విజయనగరం జిల్లాలోని జేఎన్‌టీయూ గురజాడ వర్సిటీ విద్యార్థి ఆత్మహత్య కలకలం రేపుతుంది. రాత్రి వరకు అందరు విద్యార్థులతో కలిసి మెలసి ఉల్లాసంగా మెలిగిన ఉదయ్ వెంకట తేజ వర్సిటీ వసతిగ ృహంలో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వర్సిటీలో ఈఈఈ రెండో సంవత్సరం చదువుతున్న వెంకట తేజ ఆత్మహత్యకు గల కారణాలు ఇంకా తెలియరాలేదు. వర్సిటీ అధికారుల ఫిర్యాదు మేరకు పోలీసులు హాస్టల్‌కు చేరుకుని మ ృతదేహాన్ని పరిశీలించారు. హాస్టల్ వార్డెన్, సహచర విద్యార్థులతో పోలీసులు వివరాలు సేకరించారు. మ ృతుడి కుటుంబ సభ్యులకు సమాచారం అందజేసి, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు వివరించారు.

## టీటీడీ ట్రస్టులకు రూ.20 లక్షల విరాళం



**తిరుమల** : టీటీడీ ఆధ్వర్యంలోని ఎస్వీ ప్రాణదాన ట్రస్ట్ కు రూ.10 లక్షలు, బాలాజీ ఆరోగ్య వరప్రసాదిని స్కీంకు రూ.10 లక్షలు చొప్పున విరాళం శుక్రవారం అందింది.హైదరాబాద్ కు చెందిన రైడాన్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో వంగల హర్షవర్ధన్ రూ.10లక్షలు వేంకటేశ్వర ప్రాణదాన ట్రస్ట్ కు, గ్లోబల్ మ్యానుఫ్యాక్చరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ జాయింట్ డైరెక్టర్ నేలబొట్ల శుభ సౌజన్య రూ. 10 లక్షలు బాలాజీ

ఆరోగ్యం వరప్రసాదిని స్కీం కు డీడీలను అందజేశారు.ఈ మేరకు రూ. 20 లక్షల డీడీలను టీటీడీ చైర్మన్ బీ.ఆర్. నాయుడుకు శుక్రవారం ఆ సంస్థల ప్రతినిధుల తరుపున తిరుపతి బాలాజీ రైల్వే డివిజన్ సాధన సమితి కన్వీనర్ కుప్పాల గిరిధర్ కుమార్ అందజేశారు. తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిపై అచంచలమైన భక్తితో టీటీడీ ట్రస్టులకు భక్తులు విరాళాలు అందించడం పట్ల చైర్మన్ బీ ఆర్ నాయుడు హర్షం వ్యక్తం చేశారు.

## ప్రేమ వివాహం.. యువకుడిని స్తంభానికి కట్టేసి కొట్టిన యువతి బంధువులు



**ఏలూరు** : ప్రేమించి పెళ్లి చేసుకున్న యువకుడిని అతడి భార్య కుటుంబసభ్యులు స్తంభానికి కట్టేసి కొట్టారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏలూరు జిల్లాలోని ముసునూరులో ఈ దారుణ ఘటన జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. జిల్లాకు చెందిన సాయిచంద్ సాయి దుర్గ గత ఎనిమిదేండ్లుగా ప్రేమించుకుంటున్నారు. ఇటీవల సాయిదుర్గ తన ప్రేమ విషయాన్ని కుటుంబసభ్యులకు తెలియజేసింది.అయితే విషయం తెలుసుకున్న యువతి కుటుంబసభ్యులు ఆగ్రహం వ్యక్తంచేశారు. పెళ్లికి ససేమిరా అని చెప్పారు. దాంతో సాయిచంద్, సాయిదుర్గ రెండు రోజుల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నారు. దాంతో మరింత ఆగ్రహానికి లోనైనా సాయిదుర్గ కుటుంబసభ్యులు సాయిచంద్‌పై దాడికి పాల్పడ్డారు. కాగా బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు సాయిదుర్గ కుటుంబసభ్యులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## కోనసీమ జిల్లా కలెక్టర్‌కు తప్పిన పెను ప్రమాదం



**ఆత్రేయపురం** :డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్‌కు పెను ప్రమాదం తప్పింది. సంక్రాంతి సంబురాల్లో భాగంగా పడవ పోటీల నిర్వహణ సన్నాహకాలను పరిశీలించేందుకు వెళ్లిన కలెక్టర్ మహేశ్‌కుమార్.. అదుపు తప్పి నీటిలో పడిపోయారు. అక్కడే ఉన్న ఈతగాళ్లు ఆయన్ను రక్షించి, వేరే పడవలోకి ఎక్కించారు.సంక్రాంతి సంబురాల్లో భాగంగా ఆత్రేయపురం మండలం పులిదిండిలో పడవ పోటీలు నిర్వహించేందుకు ప్లాన్ చేస్తున్నారు. వీటికి సంబంధించి ట్రయల్ రన్ పోటీలను శుక్రవారం ఉదయం నిర్వహించారు. ఈ ట్రయల్ రన్‌ను పర్యవేక్షించేందుకు జిల్లా కలెక్టర్ మహేశ్‌కుమార్ వెళ్లారు. ఈ క్రమంలోనే అదుపుతప్పిన ఆయన కాల్వలో పడిపోయారు. అక్కడ ఉన్న ఈతగాళ్లు వెంటనే అప్రమత్తమై కాల్వలో దూకి ఆయన్ను రక్షించారు. అనంతరం వేరే పడవలోకి ఎక్కించారు. దీంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

## 250 వీధికుక్కలకు విషమిచ్చి చంపిన పంచాయతీ కార్యదర్శి.. పోలీసులకు జంతు ప్రేమికుల ఫిర్యాదు



**ఎన్టీఆర్ జిల్లా:**ఎన్టీఆర్ జిల్లాలో దారుణం జరిగింది. జి.కొండూరు మండలం వెలగలేరు గ్రామంలోని 250 వీధికుక్కలకు పంచాయతీ కార్యదర్శి విషమిచ్చి హతమార్చాడు. డిసెంబర్ 27వ తేదీన జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. వెలగలూరు మండలంతో వీధికుక్కల బెడద ఎక్కువగా ఉండేది. అయితే రెండు మూడు రోజులుగా వీధికుక్కలు అస్సలు కనిపించడం లేదు. దీంతో స్థానికులకు అనుమానం వచ్చింది. కుక్కలు కనిపించడం లేదని తెలిసిన జంతు సంరక్షణ ప్రతినిధులు.. ఆరా తీయగా.. అసలు విషయం తెలిసింది. దాదాపు 250 వీధికుక్కలను గ్రామ పంచాయతీ సిబ్బంది విషపూరితమైన ఇంజెక్షన్లు ఇచ్చి చంపేశారని.. అనంతరం ఎవరికీ తెలియకుండా వాటిని గ్రామ శివారులో గుంతలు తీసి పాతిపెట్టినట్లుగా తెలుసుకున్నారు.ఈ దారుణానికి సంబంధించిన ఆధారాలను సేకరించిన రత్న జంతుసేవా సంస్థ ప్రతినిధులు వెంటనే వెలగలేరు గ్రామ పంచాయతీ కార్యదర్శిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఈ నిర?యం తీసుకున్నారని తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఫిర్యాదు మేరకు పంచాయతీ కార్యదర్శి, సంబంధిత సిబ్బందిపై పోలీసులు కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేపట్టారు.

## బొలెరోను ఢీకొన్న ఐచర్ వ్యాన్.. ఇద్దరు మృతి.. మరో ఇద్దరి పరిస్థితి విషమం




**సత్యసాయి జిల్లా** :సత్యసాయి జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు దుర్మరణం చెందారు. మడకశిర మండలం ఆగ్రంపల్లి సమీపంలో శుక్రవారం తెల్లవారుజామున బోలెరో వాహనాన్ని ఐచర్ వ్యాన్ ఢీకొట్టింది.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI,MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail.medaktoday94@gmail.com,Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO.TELTEL. 2023 ,88524, 9948265095.9494117870..